ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వన్ టౌన్ సిఐ చాంద్‌బాషా పట్టణ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, అడిషనల్ ఎస్‌పి రాజ్ కమల్, మదనపల్లి డిఎస్‌పి కొండయ్య నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శని, ఆదివారాల్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, సురక్షితంగా గమ్యస్థానాలని చేరాలన్నారు. తల్లిదండ్రులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. వారికి నిబంధనలు తెలియకపోవడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువన్నారు. ఆ ప్రమాదాల్లో ప్రాణాలు పోయినా, వికలత్వం ఏర్పడిన ఆయా కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంటుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన లైసెన్స్ కలిగిన వారు మాత్రమే ద్విచక్ర వాహనాలు నడపాలన్నారు. కావున పోలీస్ శాఖ సూచనలు పాటించి ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు సహకరించాలని కోరారు.

అక్రమ మైనింగ్‌దారులపై

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

సిపిఎంపై ఆరోపణలు హేయం
జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

అక్రమ మైనింగ్ చేస్తున్నట్లు ప్రకటించిన జెసిబి మధు, టిడిపినాయకులు ఆర్.జె. వెంకటేష్, విద్యాసాగర్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం మైనింగ్ మాఫియా అక్రమంగా తరలించి డంప్ చేసిన ఇసుక, మట్టి మేటలను సాక్ష్యాధారాలతో పట్టించిన అనంతరం మదనపల్లి పట్టణంలో నిర్వహాఇంచిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ మారినా, అక్రమ మైనింగ్ మారలేదని, షంషేర్ కనుసన్నలలో మైనింగ్ నడుస్తోందని చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఆరోపణలకు అనుగుణంగా బహుదా నుంచి అక్రమంగా తరలించి బార్లపల్లి వద్ద డంపింగ్ చేసిన 50 టిప్పర్ల ఇసుక షంషేర్, మధుసూదన్‌రెడ్డికి చెందినదేనని అన్నారు. భువనేశ్వరి నగర్‌లో గుడి పక్కనే మట్టి, ఇసుక డంప్ చేశారని ఇది వేణుకు చెందిన అక్రమ నిల్వలు అని అన్నారు. అక్రమ మైనింగ్ ఎవరెవరు చేస్తున్నారో పేర్లతో సహా బయట పెట్టమని, వారందరూ ఫోన్ చేసి ఒకటి, రెండు లోడ్లు మాత్రమే తోలుకుంటాం, ఇరవై, ముప్పై లోడ్లు తోలుకునే వారూ ఉన్నారని అని చెప్పినట్లు వివరించారు. మదనపల్లె శాసనసభ్యులు మాఫియాలో స్వంత మనుషులు ఉన్నా వదిలే ప్రసక్తే లేదని ప్రకటించారని, వారి కార్యాలయం నుండే అక్రమ మైనింగ్ చేస్తున్నామని ప్రకటనలు చేయడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి ఇసుకను కొల్లగొట్టిన మధుసూదన్ రెడ్డి, మొరవ రిపేరీ పేరుతో ఎమ్మెల్యేను మభ్యపెట్టి షంషేర్, మధుసూదన్ ఇద్దరూ కుమ్మక్కై, ఇసుకను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. 300 లోడ్ లకు అనుమతి ఉందని ప్రకటించి, పది బండ్లలో ఇసుక తోలుతున్నామని ప్రకటించాడంటే మధుసూదన్ ఎంత బరితెగించాడో ఇట్టే అర్థం అవుతోందని వాపోయారు. ఇసుక రీచ్ లు జిల్లాలో లేవు ,కాబట్టి ప్రయివేటు భూముల్లో వెయ్యి రెండు వేలు ఇచ్చి ట్రాక్టర్లతో ఇసుకను తెచ్చుకుంటున్నారని టిడిపి నాయకులు ఆర్.జె. వెంకటేష్, నాదెళ్ల విద్యాసాగర్ ప్రకటించి అక్రమ మైనింగ్‌కు బహిరంగంగా మద్దతు తెలపారని, దీనిని బట్టే అధికార పార్టీ మైనింగ్ మాఫియాకు అండగా ఉందని స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ చేస్తున్నట్లు అంగీకరించిన మధుసూదన్, ఎఎన్ఎస్ శ్రీనివాసులు, బహిరంగంగా అక్రమ మైనింగ్‌కు మద్దతుగా నిలిచిన వెంకటేష్, విద్యాసాగర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని ఎవరి ప్రమేయమున్నా అందరినీ శిక్షించాలని, టిప్పర్లు, జెసిబిలు, హిటాచిలు అన్నింటికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం అమర్చాలని డిమాండ్ చేశారు. మైనింగ్ మాఫియాకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

అక్రమ ఇసుక డంప్ సీజ్

మైనింగ్ మాఫియా అక్రమంగా డంప్ చేసిన ఇసుక ప్రదేశాన్ని మదనపల్లె తహశీల్దార్ ఖాజాబీ మంగళవారం పరిశీలించారు. మదనపల్లె మండలం, బార్లపల్లె సమీపంలోని పాత మిట్స్ కళాశాల భవనం వెనుక ఉన్న స్థలంలో మైనింగ్ మాఫియా ఇసుక డంప్ చేసిన విషయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు బయటపెట్టారు. ఈ విషయాన్ని నేరుగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జెసి మదనపల్లె సబ్ కలెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశాలతో తహశీల్దారు ఖాజాబీ మంగళవారం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తాలూకా సిఐ కళా వెంకటరమణకు సమాచారం ఇచ్చి ఇసుక తరలిపోకుండా బందోబస్తు ఏర్పాటు చేయించారు. ఈ ప్రాంతంలో ఇసుకను ఎవరు డంప్ చేశారో, ఈ స్థలం ఎవరిదో కనుక్కొని నివేదిక ఇవ్వాలని విఆర్ఓ కరుణానిధిక ఆదేశాలు ఇచ్చారు. కరుణానిధి ఇసుక డంపు చేసిన వారి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఈ విషయమై తహసిల్దార్ ఖాజాబీ ని వివరణ కోరగా అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సీజ్ చేశామన్నారు. ఎవరైనా సరే అక్రమ మైనింగ్ కు పాల్పడినా, ఇసుక, మట్టి తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ఇసుక, మట్టి డంపింగ్ లు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇసుక డంప్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

ఇసుక డంప్‌ను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఖాజాబీ

భూ కబ్జాలకు కేరాఫ్ పెద్దిరెడ్డి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ కబ్జాలకు పాల్పడ్డారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా స్టేట్ గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ అగ్ని ప్రమాద ఘటన, మంగంపేట మైనింగ్ అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులను అరెస్ట్ చేయాలంటూ ఎస్‌పి విద్యాసాగర్ నాయుడును కలసి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో భారీ స్థాయిలో భూ ఆక్రమాల జరిగాయంటూ వివరించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన భూ దందాలు ఎక్కడ బయటపడతాయన్న ఉద్దేశంతో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కాల్చివేసిన సంఘటనను చూశామన్నారు. 70 సంవత్సరాల పైనున్న తన భార్య స్వర్ణలత రెడ్డి పేరు మీద వేల ఎకరాల్లో డికెటి భూములు రిజిస్ట్రర్లు జరిగాయి అంటే పెద్దిరెడ్డి దందాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. పెద్దిరెడ్డి ముఖ్య అనుచరులైన మాధవరెడ్డి, లేడీ డాన్‌గా పిలువబడే కట్టా సులోచన భూ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. వీరిపై పీడీ యాక్ట్ ను ప్రయోగించి రాష్ట్ర బహిష్కరణ చేయాలన్నారు. అదే విధంగా ఓబులవారిపల్లె మండలంలో మంగంపేట వద్ద బైరటీస్ గనులకు కొంత మంది రాజకీయ బలంతో ముగ్గురాయిని అనధికారికంగా తరలించి వందల కోట్లు ఆర్జించారని ఆయన తెలిపారు. ఈ గనుల్లో 2023లో ముగ్గురాయి చోరీకి గురైందని ఎపిఎండిసి అధికారులే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు సరిగా జరగలేదని అసలు సూత్రధా రులను వదిలేసినట్లు ఆయన ఎస్‌పికి వివరించారు. మంగంపేట మైనింగ్‌లో కూడా భారీగా అక్రమాలు జరిగాయని ఈ అక్రమాలు బయటపడాలంటే టిప్పర్లకు ఉన్న జియో ట్యాకింగ్ ద్వారా విచారణ జరపాలన్నారు. ఐదేళ్లల్లో లక్షల టన్నుల ఖనిజం ఎక్కడ నుంచి ఎక్కడికి పోయిందనేది దర్యాప్తు చేయలేదన్నారు. ఈ రెండు అంశాలపై ఎస్‌పిని కలిసి వినతి పత్రం అందజేశామన్నారు.

ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యాసంస్థల అధినేతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలో మూడు రోజులుపాటు అట్టహాసంగా నిర్వహించిన ముందస్తు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ధన్యవాదాలు చెప్పారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో దాతలకు, వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాలలు, కళాశాలల కరస్పాండెంట్లు, పార్టీ నాయకులను శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల కన్వీనర్లు డాక్టర్ ఎన్.సేతు, వెంకటరెడ్డి కళాశాలల అధినేత వెంకటరెడ్డి, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం దారపోసి, ప్రాణాలర్పించి అసువులు బాసిన అమర వీరులను ఎప్పటికీ మరువరాదని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏంతో కష్టపడి విజయవంతం చేసిన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు, కార్యక్రమంలో భాగస్వాములైన ఇతర సంఘాలకు, పార్టీ నాయకులకు పేరుపేరునా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ వేడుకలకు ప్రముఖ సంగీత దర్శకులు ఎఆర్ రెహమాన్‌ను ఆహ్వానిస్తామని ప్రకటించారు. స్వల్ప వ్యవధి ఉన్నప్పటికీ ముందస్తు స్వాతంత్ర్య సంబరాలను దిగ్విజయంగా నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలిచామన్నారు. త్వరలోనే వయినాడ్ వరద బాధితులకు అండగా నిలుస్తూ నిత్యావసర సరకులు అందిస్తామని ప్రకటించారు. రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దాతల సహాయ సహకారాలతో నిధులు సమీ కరించి పారదర్శకంగా ఖర్చు చేయడం జరిగిందని ప్రకటించారు. ఇందులో భాగంగా మొత్తం రూ.12.78 లక్షలు విరాళాలు వసూలు కాగా అందులో రూ 11.78 లక్షలు ఖర్చు చేశామని వవరించారు. ఇందులో మిగలిన రూ. లక్షతోపాటు మరిన్ని నిధులు పోగుచేసి వయనాడ్ బాధితులకు నిత్యావసర సరుకులు రూపంలో అందజేద్దామని తీర్మానించారు. అనంతరం వెంకట రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడంలో ఎమ్మెల్యే చూపిన శ్రద్ధ ఎనలేనిదని కొనియాడారు. అనంతరం ఈ వేడుకలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలతో పాటు ఆర్థికంగా విరాళాలు అందించి అండగా నిలిచిన దాతలకు పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సంస్థల ప్రతినిధులకు దుశ్శాలువ జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, విద్యోదయ శ్రీనివాసులు నాయుడు, గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ నారాయణ, వివేకానంద కృష్ణప్ప, మదనపల్లి జూనియర్ కళాశాల మహేశ్వర్ రెడ్డి, శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల నిర్మల్ కుమార్ రెడ్డితోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోజువారీ కూలీల కనీస వేతనం పెంపు

ప్రజాశక్తి - రాయచోటి

గ్రామీణ, మున్సిపాల్టీలో పనిచేస్తున్న రోజువారి కూలీల కనీస వేతనాన్ని పెంచుతూ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కనీస వేతన కమిటీ నిర్ణయం తీసుకుంది. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లో రోజువారి కూలీల కనీస వేతనంపై కలెక్టర్ అధ్యక్షతన కనీస వేతన కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటివరకు ఉన్న కనీస వేతనాలు నైపుణ్యతలేని, పాక్షిక నైపుణ్యత కలిగిన, పూర్తి నైపుణ్యత కలిగిన కూలీలకు వరుసగా రూ. 499, 538, 579, మున్సిపల్ ప్రాంతాలలో ఇప్పటివరకు ఉన్న కనీస వేతనాలు రూ. 522, 562, 605 పెంచుతూ కమిటీ నిర్ణయం తీసుకుందని జిల్లాస్థాయి కనీస వేతన కమిటీ అధ్యక్షులు, కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రంగరాజు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్‌పిడిసిఎల్, డిఆర్‌డిఎ, వ్యవసాయం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తాం

- కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సలహాలు, సూచనలను పరిగణలో తీసుకొని నూతన పారిశ్రామిక విధానం 2024-29ను రూపొందిస్తామని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లో నూతన పారిశ్రామిక విధానం 2024-29 పై పారిశ్రామిక సంఘాలు, మేధావి వర్గాలు, వివిధ శాఖల నుంచి సూచనలు సలహాల కోసం ప్రత్యేక జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు జిల్లాలో ఏర్పాటైన, ఏర్పాటు చేయబోయే వివిధ పరిశ్రమలు, జిల్లాకు ఉన్న ప్రత్యేక ప్రయోజనాలు, పరిశ్రమల ఏర్పాటుకు ఎదురవుతున్న సవాళ్ల గురించి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ పారిశ్రామిక సంఘాలు, మేధావి వర్గాలు, వివిధ శాఖల నుంచి సూచనలు, సలహాలు అడిగారు. పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ పారిశ్రామిక విధానం 2015-20 లో కొన్ని మంచి విధానాలు ఉన్నాయని, వాటిని మళ్లీ పునరుద్ధరించే బాగుంటుందన్నారు. పారిశ్రామిక ఎస్టేట్‌లో కనీస అవసరాలైన రోడ్లు, నీటి సౌకర్యం, తదితర మౌలిక సదుపాయాలను తప్పనిసరిగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటులో ముఖ్యమైన స్టాంపు డ్యూటీ తీసివేస్తే బాగుంటుందని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు కొన్ని సంవత్సరాలపాటు టాక్స్ హాలిడేస్‌ను ప్రకటిస్తే ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని సూచించారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మేధోసంపత్తి విధానాన్ని తమకు అనుగుణంగా మార్చుకుంటున్నాయని, ఎంఎస్ఎంఇలను ఇబ్బంది పెడుతున్నాయని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో వీలైనన్ని ఎక్కువ పరిశ్రమలు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఇందులో భాగంగానే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో భూమి అందుబాటులో ఉందని, చదువుకున్న విద్యావంతులు, నైపుణ్యత కలిగిన కార్మికులు ఎక్కువగా ఉన్నారని, వీరందరికీ తగినన్ని ఉద్యోగాలు కల్పించాలంటే మన జిల్లా బలాలు, బలహీనతలను దృష్టిలో పెట్టుకొని పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలన్నారు. మన జిల్లాలో టమాటో, అరటి, మామిడి వంటి పళ్ళ ఉత్పత్తి చాలు ఎక్కువగా ఉంటుందని, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఎక్కువగా ఏర్పాటు చేస్తే మన జిల్లా నుంచి పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. పర్యాటక శాఖను కూడా ఒక పరిశ్రమలాగా భావించి మన జిల్లాలో యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చు అన్నారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సభ్యుల సలహాలను, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్యలను పరిష్కరించే విధంగా నూతన విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి

తల్లీ బిడ్డల మృతికి కారణమైన వారిని

అరెస్టు చేయండి

ఎస్‌పికి ఫిర్యాదు చేసిన మృతురాలి బంధువులు

ఎస్‌పికి ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడుతున్న రమాదేవి బంధువులు

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని బోస్ నగర్ నివాసమున్న రమాదేవి(34), ఆమె ఇద్దరు పిల్లలతో సహా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడానికి కారణమైన అదే వీధిలో ఉన్న గున్నికుంట్ల సచివాలయ ఉద్యోగి జ్యోతిపై కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని మృతురాలు సోదరుడైన నారాయణ, ఆమె బంధువులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఎస్‌పి విద్యాసాగం నాయుడును కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మృతురాలు నివాసం ఉంటున్న వీధిలోనే జ్యోతి అనే సచివాలయ ఉద్యోగి గున్నికుంట్లలో పనిచేస్తోందన్నారు. రమాదేవి భర్తతో కువైట్‌కు వెళ్లక ముందు జ్యోతి అనే మహిళ సన్నిహితంగా మెలిగి వివాహేతర సంబంధాన్ని కొనసాగించేదన్నారు. టైలర్ వృత్తి చేసుకుంటున్న మృతురాలి వద్దకు వచ్చి బట్టలు కుట్టించుకోవడం లాంటి పనులతో ఆమెతో కూడా కలిసిమెలిసి జ్యోతి ఉండేదని చెప్పారు. జ్యోతి భర్త శ్రీనివాస సూపర్ మార్కెట్ నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేవాడని పేర్కొన్నారు. దీంతో మృతురాలి భర్త కువైట్‌కు వెళ్ళిన తర్వాత జ్యోతి భర్త మృతురాలతో సన్నిహితంగా ఉంటూ ఆమె దగ్గర నుంచి రూ. లక్షలు అప్పుగా తీసుకున్నాడు అన్నారు. మృతురాలి భర్త కూడా ఆమెపై అనుమానం పెంచుకొని ఇంటిలో ప్రతి రూములో సిసి కెమెరాలు బిగించి తన సెల్‌ఫోన్‌కు కనెక్ట్ చేసుకుని కువైట్‌లో ఉన్నా ఇంట్లో ఏం జరిగేది చూసేవాడని పేర్కొన్నారు. సిసి కెమెరాలు ఎదుట మృతురాలు 10 నిమిషాలు లేకపోయినప్పటికీ ఆమెపై జ్యోతి ద్వారా విచారించేవాడని తెలిపారు. జ్యోతి కూడా తన భర్తతో వివాహేతర సంబంధం ఉందంటూ రమాదేవిని నిత్యం వేధిస్తూ ఉండేదని తెలిపారు. భర్త కువైట్ నుంచి ఇంటికి వస్తున్నాడని తెలుసుకున్న మృతురాలు తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని జ్యోతి భర్తను ఇంటికి వెళ్లి మూడు రోజుల కిందట డిమాండ్ చేసింది అన్నారు. ఈనేపథ్యంలో జ్యోతి గత శనివారం రాత్రి పదిన్నర గంటలకు మృతురాలి ఇంటి వద్దకు వచ్చి పెద్దగా రభస చేసిందన్నారు. జ్యోతి అరుపులకు భయపడిపోయిన రమాదేవి ఆమె పిల్లలు లోపల గడియ పెట్టుకొని ఇంట్లో ఉండిపోయారు అన్నారు. జ్యోతి ఇనుప రాడ్డు తీసుకొచ్చి 'వాకిలి తీస్తావా లేదా' అంటూ గేటును తలుపులు గట్టిగా కొట్ట నానా రభస చేసిందన్నారు. ఇదంతా సిసి కెమెరాలో రికార్డు అయినప్పటికీ పోలీసులు ఇంతవరకు బయట పెట్టలేదని చెప్పారు. ఇదిలా ఉండగా మృతురాలు ఆమె బిడ్డలతో సహా గ్యాస్ లీక్ చేసుకుని గదిలో చనిపోయిందని పోలీసులు చెబుతున్నారని ఆమె మృతిపై చాలా అనుమానాలు ఉన్నాయని మృతురాలి బంధువులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనకు పూర్తిగా జ్యోతి, ఆమె అనుచరులు బాధ్యులని అరెస్టు చేసి, ఎస్‌పినే కేసును విచారించి న్యాయం చేయాలని కోరారు.

నిందితులను బహిరంగంగా ఉరివేయాలి

ప్రజాశక్తి -రాయచోటి

నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి అతి క్రూరంగా దాడి చేసి హత్య చేసిన వారిని బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఎఐఎస్‌బి, ప్రగతిశీల విద్యార్థి సంఘం పిఎస్‌యు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన దాడి చాల బాధాకరమన్నారు. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు మహిళలకు ఇంట బయట రక్షణ లేదని పేర్కొన్నారు. ఇందుకు నంద్యాల జిల్లాలోని ముచ్చుమర్రిలో బాలురు బాలికపై చేసిన అత్యాచారం, కలకత్తాలో మెడికల్ విద్యార్థినిపై జరిగిన అత్యాచారమే నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యలో నిందితుడు ఒక్కరే కాదు అనేకమంది ఉన్నట్లుగా ఆమె పోస్టుమార్టం రిపోర్టులో స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. కానీ సంఘటన స్థలానికి చేరిన పోలీసులు, అర్జీ కార్ ప్రిన్సిపల్ ఆమెది ఆత్మహత్య అని ఆమె తల్లిదండ్రులకు తెలియజేయడం ఎన్నో ప్రశ్నలకు దారితీస్తుందని అన్నారు. కావున జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యలో కీలక వ్యక్తులు ఉన్నారని అనుమానం దేశ ప్రజలకు అర్థమవుతుందని తెలిపారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి ఒక మహిళా ముఖ్యమంత్రిగా ఉంటూ, మహిళలకు అన్యాయం జరిగితే ఇంతవరకు నిందితులను పట్టుకోలేని స్థితిలో ఉండటం చాలా దుర్మార్గమని వారు వాపోయారు. జూనియర్ డాక్టర్ కేసును సిబిఐకి బదిలీ చేసి చేతులు దులుపుకోకుండా బాధితురాలి కుటుంబానికి పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బాలాజీ, వినయ్,రాము, వహీద్ లెక్చరర్ సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ యూనిట్ లెక్చరర్ గుర్రప్ప పాల్గొన్నారు.

హబీబ్‌బాషా సర్పంచ్ పదవికి అనర్హుడు : టిడిపి

ప్రజాశక్తి-పీలేరు

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్‌బాషా ఆ పదవికి అనర్హుడని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పీలేరు గ్రామపంచాయతీలోని సర్పంచ్ గది తాళాలు పగలగొట్టి అక్కడ గోడకున్న రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి చిత్రపటాన్ని, గది లోపల ఉన్న గత ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీలను తీసి బయట పడేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడారు. పీలేరు మేజర్ గ్రామ పంచాయతీలో సుమారు రూ.3 కోట్ల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి సర్పంచ్‌గా తగడని అన్నారు. ఇదే విషయాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆరోపిస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారని చెప్పారు. దానిపై స్పందించిన అధికారుల బృందం విచారణ చేపట్టి అవినీతి ఆరోపణలపై నిగ్గు తేల్చారని తెలియజేశారు. నిధుల దుర్వినియోగంపై అధికారులు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సర్పంచ్‌కు ఉందన్నారు. పంచాయితీ అధికారులు ఇచ్చిన తాఖీదుకు జవాబు చెప్పకుండానే ఆయన తిరిగి సర్పంచ్ పదవి చేపట్టడం అనైతికమన్నారు. నిధుల దుర్వినియోగంపై స్పష్టత ఇచ్చాకే హబీబ్ బాష బాధ్యతలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర, లడ్డు జాఫర్, కంచి సూరి, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

చర్చి ఆస్తులు కూల్చిన వారిపై చర్యలు :సిపిఎం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు : కోడూరు పట్టణంలోని దక్షిణ లూథర్ చర్చి కాంపౌండ్‌లో ఉన్న బ్రిటిష్ కాలంలో నిర్మించిన క్వార్టర్స్‌ను అర్థరాత్రిలో కొంతమంది జెసిపి, ద్వారా కూల్చడం, అడ్డొచ్చిన వారిపై దౌర్జన్యంగా దాడి చేయడం, సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ ఆరోపించారు. మంగళవారం సంఘటన స్థలాన్ని సిపిఎం పార్టీ మండల నాయకులు లింగాల యానాదయ్య,బండారు రాజశేఖర్,పరిశీలించారు. బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.గత వైసిపి ప్రభుత్వంలో భూ కబ్జాలు, దాడులు దౌర్జన్యాలు, జరిగాయని, ఈ ప్రభుత్వంలో కూడా, ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు.చర్చి ఆస్తులపై, కొంతకాలంగా రెండు వర్గాల మధ్య, సమస్యలు ఉన్నాయని తెలిపారు.వాటిని శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.క్రైస్తవ ఆస్తులు అమ్మకూడదు కొనకూడదు అని గతంలో కోర్టు తీర్పులు ఇచ్చారని తెలిపారు. విద్యా,వైద్యశాలలు ఏర్పాటు చేసి, ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడానికి సొసైటీ తరపన గతంలో ప్రభుత్వం భూములను అప్పజెప్పిందన్నారు.నేడు కోట్ల రూపాయలు విలువ రావడంతో అమ్మకాలు ప్రారంభించారన్నారు. ఇప్పటికే చర్చి ఆస్తులు కోడూరులో చర్చి పక్క ఆస్తులు,ఆంధ్ర బ్యాంకు పక్కన పాఠశాల ఆస్తులు, అమ్మకాలు కొనగాళ్లు జరిగాయన్నారు.కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించుకుని, కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వీటి పైన సమగ్ర విచారణ జరపాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా చర్చి ఆస్తులు అమ్మకాలు, దుర్వినియోగానికి,కబ్జాలకు పాల్పడే వాటిన స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాత్రుల్లో దొంగతనంగా దౌర్జన్యంగా,పిల్లలు,మహిళలను చూడకుండా కూల్చివేత, దాడులకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఆటో డ్రైవర్లకు సలహాలు ఇస్తున్న సిఐ గురునాథ్

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-కలకడ

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలని కలకడ సిఐ గురునాథ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన కలకడ సర్కిల్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ యూనిఫామ్ కలిగి ఉండాలని ఆటోకు సంబంధించిన ఆర్‌సి కలిగి ఉండాలని సూచించారు. ఆటోలను ఒక క్రమ వరసలో ఉంచాలని బస్టాండ్ ఆవరణలో ఇష్టులకు ఆటోలను కలిగించకుండా ఉండాలని తెలిపారు. ఆటోలలో నాటుసారా తరలించడం వంటి పనులు చేసినచో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు ఆటో నెంబరు, డ్రైవింగ్ లైసెన్స్ నెంబరు, స్థానిక పోలీసుస్టేషన్‌లో నమోదు చేసుకుని ఆటోలకు వరుస నెంబర్లు వేసుకోవాలని తెలియజేశారు. మండలంలో ఎవరైనా నూతన వ్యక్తులు కనిపిస్తే వారు ఎలాంటి వారో గుర్తించి వారి పూర్వపరాలను తెలుసుకొని పోలీసు స్టేషన్‌లో తెలపాలన్నారు. ఆటో డ్రైవర్లు వారికి సహకరించాలని జైలుకు వంపక తప్పదని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్ రామాంజనేయులు, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సిఐని కలిసిన మాలమహానాడు నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

బి.కొత్తకోట ఇటీవల బాధ్యతలు చేపట్టిన సిఐ రాజారెడ్డిని మండల మాలమహానాడు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు సిఐ చొరవ చూపుతారని అన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు హరికృష్ణ, దళ్ల నరసింహులు, మొటుకు వెంకటేష్, సలది రామాంజులు, మొటుకు సూరి, సుమన్, శంకర పాల్గొన్నారు.

22న పుల్లంపేట మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట

ఈనెల 22న గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రఘురాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. మండలానికి సంబంధించిన వారి సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హాజరుకావాలని, అధికారులు అభివృద్ధి నివేదికలతో తప్పనిసరిగా హాజరవ్వాలని సూచించారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మదనపల్లె కాంగ్రెస్‌పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితమే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచించిన మహా నాయకుడు రాజీవ్ గాంధీని అని కొనియాడారు. దేశం కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమనే సందేశం ఇచ్చిన ఘనత గాంధీ కుటుంబానికే చెందిందన్నారు. 41 ఏళ్ల వయసులోనే దేశ చరిత్రను తిరగ రాస్తూ 414 సీట్లు సాధించి ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టారు, దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో వాజ్ పేయి అనారోగ్యానికి గురైతే అమెరికాకి తీసుకెళ్లి అక్కడ వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారని అన్నారు. నేడు బిజెపి కుటిల రాజకీయం చేస్తూ ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు పెడుతూ నీచ రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మైనారిటీ నాయకులు సమీర్, ఈశ్వరమ్మ, మహబూబ్ ఫీర్, శరత్ కుమార్ రెడ్డి, కుమార్ రెడ్డి, ఆర్ నాగరాజు, సోను, అన్వర్ పాల్గొన్నారు.**రాయచోటి :** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ గౌస్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశంలో టెక్నాలజీ అభివృద్ధి రాజీవ్‌గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ మొహమ్మద్ రఫీ, జిల్లా కిసాన్ ప్రెసిడెంట్ చెన్న కృష్ణ, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎం.బషీర్, అహ్మద్, జఫరుల్లా, పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లతో ప్రయోజనాలు:ఎస్ఇ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్మార్ట్ మీటర్ల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఉమ్మడి కడప జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ రమణ పేర్కొన్నారు. ఈనెల 23నన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించిన కోడూరు మండలంలోని మైసూరు వారిపల్లి సమావేశ ప్రాంతమును సందర్శించి అధికారులకు జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు అందించారు. మైసూరువారిపల్లి గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్లను లైన్‌మేన్లు పరిశీలించారు. మొదట విడుతలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలకు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్ల పై కోడూరులోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. వినియోగదారుడు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగిస్తు న్నామనేది మన అరచేతుల్లోనే ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ఎక్కడ విద్యుత్ వృథా చేస్తున్నారో తెలుసుకొని అరికట్టి విద్యుత్ బిల్లు తగ్గించుకోవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ ఉపకరణాలు పాడైనప్పుడు అవి విద్యుత్‌ను అధికంగా తీసుకుం టాయని అన్నారు. అటువంటి క్రమంలో విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎప్పటికప్పుడు మన అరిచేతులోని ఆండ్రాయిడ్ ఫోన్ లోని యాప్ ద్వారా విద్యుత్ వినియోగాన్ని గమనించుకొని పాడైన గృహ ఉపకరణాల గురించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం అనేక సంస్కరణలు చేపట్టామని పేర్కొన్నారు. రెండవ విడతలో గృహముల, వాణిజ్యములకు తదితర వాటికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎస్ఇతో పాటు రాజంపేట డిఇఇ రాజశేఖర్ రెడ్డి, కోడూరు డిఇఇ భాస్కరరావు, ఎఇ యోగానంద్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్‌ను పరిశీలిస్తున్న విద్యుత్‌శాఖ ఎస్ఇ ఎస్.రమణ

దోమలను నిర్మూలిద్దాం..వ్యాధులను తగ్గిద్దాం

పీలేరులో దోమల నివారణపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-పుల్లంపేట

దోమలు పుట్టకుండా... కుట్టకుండా నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దామంటూ మండల ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్థానిక డాక్టర్ మనోజ్ కుమార్ చంద్ర ఆధ్వర్యంలో దోమలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమతెరలు వాడండి, దోమలను నివారించండి, నిల్వ ఉన్న నీళ్లు, దోమల ఉత్పత్తికి పుట్టినిల్లు, అంటూ పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మన దేశాన్ని కూడా దోమల రహిత దేశంగా ప్రకటించుకోవాలంటే అందరం కలిసికట్టుగా పనిచేస్తూ పారిశుధ్యాన్ని మెరుగుపరచి దోమల ఉత్పత్తికి ఆవాసాలైన నీటి నిల్వలు లేకుండా చేయాలని సూచించారు. **కలకడ :** ప్రపంచ దోమల దినం సందర్భంగా విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పాపిరెడ్డిగారిపల్లి జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులచే ప్రపంచ దోమల దినం ప్రాముఖ్యత గురించి వివరించారు. సర్ రోనాల్డ్‌రాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోనాల్డ్‌రాస్ బ్రిటీష్ డాక్టర్ మలేరియా జ్వరాన్ని కలుగ చేసే ప్లాస్మోడియం పరాన్న జీవులు అనాఫిలిస్ దోమలలో ఉన్నాయని గుర్తించారని అన్నారు. మలేరియా జ్వరాల వ్యాపికి కారణం ఆడ అనాఫిలిస్ దోమలేనని సికింద్రాబాద్ నుంచి ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు ఆగస్టు 20న దోమల దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. 1902లో రోనాల్డ్ రాస్‌కు నోబెల్ బహుమతి ప్రదానం చేశారని అన్నారు. దోమకాటు చాలా ప్రమాదకరమైనదని దోమల నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలు దోమకాటుతో వస్తాయని అన్నారు. దోమల నుంచి రక్షణ పొందేందుకు ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి తొట్టెలు, టైర్లు, కూలర్లలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటి తొట్టెలను ప్రతి రోజూ శుభ్రం చేసుకోవాలని చెప్పారు. ప్రతి శుక్రవారం ఫ్రైడేను డ్రైడేగా పాటించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి జి.జయరామయ్య, పిహెచ్ఎన్ సుబ్బరత్న,హెల్త్ సూపర్ వైజర్ రెడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలు వాణి, ఆశ కార్యాకర్తలు, టి.గురుశాంత, రమణమ్మ, యం. రేష్మా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.**మదనపల్లె అర్బన్ :** పట్టణంలోని బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మదనపల్లిలో ప్రపంచ దోమల దినోత్సవంపై విద్యార్థులందరికీ మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.కృష్ణవేణి అవగాహన కల్పించారు. దోమలతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని లేదంటే మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని, రోగాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. దోమల నివారణపై అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ చిన్నారెడ్డి మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **పీలేరు:** దోమల అంతంతోనే మనందరి ఆరోగ్యం సాధ్యమౌతుందని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. అనాఫిలస్ ఆడదోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని, సర్ రోనాల్డ్ రాజ్ గుర్తించిన సందర్భాన్ని ప్రపంచ దోమల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. పీలేరు మండలంలోని తలుపుల, రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సంయుక్తంగా మంగళవారం పీలేరులో అవగాహన, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోధకాలు వంటి వ్యాధులకు కారణమైన దోమ కాటు నుండి మనం వివిధ సాధనాల ద్వారా మనల్ని మనం రక్షించుకోవడమే కాకుండా, దోమల సంతానోత్పత్తి చేసే ప్రదేశాలను గుర్తించి, వాటిని సమూలంగా నిర్మూలించే ఆవశ్యకత గురించి వైద్యాధికారి విఅర్ పాఠశాల విద్యార్థులకు వివరించారు. “దోమకాటు ప్రాణాంతకం” అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించి దోమల నియంత్రకు అందరం పాటుపడదామని విద్యాసాగర్ ఆశ కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ఈ కొండయ్య, సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్, సిహెచ్ఓ. జయలక్ష్మి, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.**తంబళ్లపల్లి :** సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, అతిసారా వ్యాధులపై అవగాహన ఉన్నప్పుడే వాటి భారిన పడకుండా ఉండగలరని కోసవారిపల్లి పిహెచ్‌సి డాక్టర్ అనుపమ తెలిపారు కన్నెమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థులతో దోమల నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ముని కుమార్, రెడ్డెమ్మపాల్గొన్నారు.

రాజంపేటలో భారీ అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ :పట్టణ పరిధిలోని ఉస్మాన్ నగర్‌కు చేరువలో జాతీయ రహదారి వద్ద గల కార్ డేకార్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో కార్లకు సంబంధించిన విలువైన సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంతో దట్టమైన మంటలు చెలరేగి పొగలు కొమ్ముకుని చుట్టుపక్కల వారిని భయభ్రాంతులకు గురిచేసింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ లోపే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, సుమారు పది లక్షల సామగ్రిలో సుమారు రూ. 8లక్షలు మేర నష్టం వాటిల్లిందని యజమాని రమణ తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల పరిధిలో దాదాపు 8500 వరకు ఆవులు 400 పైబడి గేదెలు ఉన్నాయని ఈ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు గాను మండలానికి 8200 డోసులు వచ్చాయని స్థానిక పశువైద్యుడు డాక్టర్ డి.గణేష్ తెలిపారు.గాలికుంటు వ్యాధి నివారణటీకాలను మంగళవారం నుంచి సెప్టెంబర్ 19 వరకు వేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ డి.గణేష్ తెలిపారు.

23న 'ఉపాధి' పనులపై గ్రామసభలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఈనెల 23న ఉపాధి హామీ పథకంపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నూర్జహాన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ వేతనదారుల హక్కులు, రాజీలేని అంశములు వేతనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మంజూరు అయిన పనులను చదివి వినిపించడం, 2024-25 ఆర్థిక సంవత్సరములో కొత్తగా చేపట్టబోవు పనులు, సామాజిక తనిఖీ ప్రధా నాంశంగా ఆవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది, ఎమ్మెల్యే, ఎంపిపి, ఎంపిటిసిలు,జడ్‌పిటిసి, సర్పంచ్‌లు తప్పక హాజరుకావాలన్నారు.

వర్మీకంపోస్ట్ తయారీపై అవగాహన

ప్రజాశక్తి-కలకడ

వర్మీకంపోస్ట్ తయారు చేయడం పై సర్పంచులకు, కార్యదర్శులకు అవగాహన కల్పించినట్లు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో రెండవ రోజు జరిగిన శిక్షణ తరగతులలో భాగంగా ఇఒపిఆర్‌డి లతీఫ్ ఆధ్వర్యంలో వర్మీ కంపోస్ట్ తయారు చేయడం వాటిని ఉపయోగించడం వల్ల ఉన్న లాభాలను గురించి వివరించారు. ముఖ్యంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. మధ్యాహ్నం నుంచి చెత్తతో సంపద తయారు చెయ్యి కేంద్రాన్ని సందర్శించి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఎంఒటిలు కలిసి కట్టుగా క్లాప్ మిత్రులతో ఎలా చెత్తను సేకరించాలి వాటిని ఏ విధంగా తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి తడి చెత్తను నాడెప్ తొట్టెలో వేసి 45 రోజులు కుళ్లింప చేయాలన్నారు. వాన పాముల ద్వారా వర్మి కంపోస్ట్‌ను తయారు చేయాలని,వచ్చిన ఎరువును రైతులకు అమ్మాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంఒటిలు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ, సర్పంచ్‌లు, కార్యదర్శులు

క్రైం కార్నర్

నాటు సారా నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని మదనపల్లె ఎస్ఇబి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సెబ్ సిఐ రమేష్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. బసినికొండలో నివాసమున్న డి.చిన్నయ్య కొంత కాలంగా స్థానికులకు నాటు సారాను విక్రయిస్తున్నట్లు డిటిఎఫ్ ఎస్ఐ హేమకుమార్‌కు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి చిన్నయ్య ఇంట్లో సోదాలు జరపగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న 15 లీటర్ల నాటు సారా పట్టుబట్టడంతో సీజ్ చేసి నిందితున్ని అరెస్టు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామాపురం

కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామాపురం మండలం సరస్వతి పల్లెకు చెందిన గ్యాస్ సిలిండర్ లారీ డ్రైవర్ పెంచలయ్య(28) అక్కడికడికే మృతి చెందాడు..కుటుంబ సభ్యులు వివరాల మేరకు..రామాపురం మండలం సరస్వతి పల్లె గ్రామానికి చెందిన చెన్నూరు పెంచలయ్య అనే వ్యక్తి గ్యాస్ సిలిండర్లు ఏజెన్సీలకు తరలిస్తుంటాడు. గ్యాస్ సిలిండర్ల లోడుతో కర్నూలు జిల్లా డోన్ వద్ద సోమవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆగి ఉన్న లారీని గ్యాస్ సిలిండర్ల లోడు లారీ బలంగా ఢీకొనడంతో పెంచలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు తెలుసుకున్న సరస్వతిపల్లె గ్రామస్తులు డోన్ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. మంగళవారం పెంచలయ్య మృతదేహాన్ని సరస్వతి వల్లె గ్రామానికి తరలించారు. పెంచలయ్యకు తల్లిదండ్రులు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే పెంచలయ్య మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుకున్నాయి. పెంచ లయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి, రాచపల్లి గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి పరామర్శించారు.

ఎర్రచందనం అక్రమ రవాణాకు వెళ్తూ కారు బోల్తా

పరారైన స్మగ్లర్లు :కారును సీజ్ చేసిన అటవీశాఖ అధికారులు

ప్రజాశక్తి-సుండుపల్లె

ఎర్ర చందనం అక్రమ రవాణాకు అటవీప్రాంతంలోకి వెళుతున్న కారును అటవీశాఖ సిబ్బంది వెంబడించడంతో బైక్ ఢీ కొని కారు బోల్తా పడిన సంఘటన మండల కేంద్రం సుండుపల్లిలో జరిగింది. అటవీశాఖ అధికారుల తెలిపిన వివరాల మేరకు.. స్థానిక ఫారెస్టు చెక్ పోస్టు వద్ద అటవీశాఖ అధికారులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా పీలేరు నుంచి సుండుపల్లి వైపు వెళ్తున్న ఓ కారును ఆపేందుకు ప్రయత్నించారు. అటవీశాఖ సిబ్బంది నుంచి తప్పికునే క్రమంలో కారు అతివేగంగా వెళ్తూ అక్కడే ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొని వెళ్ళింది. అక్కడ నుంచి ఫారెస్ట్ అధికారులు కారును వెంబడించడంతో రాయచోటి సమీపంలోని మోడల్ స్కూల్ వద్ద అదుపు తప్పి కారు కాలువలోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. కారులోని ఎర్రచందనం స్మగ్లర్లు అక్కడ నుండి పరారీ అయినట్లు తెలిపారు. ఫారెస్టు, పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని కారు ను పరిశీలించి కారులో ఉన్న నిత్యావసర సరుకులు, గొడ్డెళ్ళు, దుస్తులను స్వాధీనం చేసుకొని కారును సీజ్ చేసినట్లు తెలిపారు.

రెండు లారీలు ఢీ : వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం హైదరాబాద్ నుంచి ఓబులవారిపల్లికి వెళుతున్న ట్యాంకర్ చెన్నై నుంచి నంద్యాలకు వెళ్తున్న కంటైనర్ ఎదురెదురుగా ఢీకొనడంతో అశోక్ వాద అనే వ్యక్తికి కాలు నుజ్జు నుజ్జు కావడం జరిగిందని ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్ తెలిపారు. గాయపడిన వ్యక్తిని హుటాహుటిన 108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

రెవెన్యూ సదస్సులతో భూ బాధితులకు న్యాయం :'చమర్తి'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లి సర్కిల్లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె ఫైళ్ళ దగ్ధం ఘటన కేసులో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వైసిపి నాయకులు భూ ఆక్రమణలు, భూ దందాలు కనువిప్పు కల్పించిందన్నారు. ఈ సంఘటన జరగకముందు రాష్ట్రంలోని పలు కార్యాలయాల్లో ఫైళ్లను దగ్ధం చేసేందుకు ప్రయత్నం చేశారన్నది స్పష్టమవుతుందని అన్నారు. ఈ సంఘటన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు ఫైళ్లను బూడిద చేసే దుస్సాహసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. మదనపల్లె ఫైళ్ల దగ్ధం ఘటన కేసును ప్రత్యేకంగా తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల భూములు, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకూడదన్న ఉద్దేశంతో ఉన్నత స్థాయి అధికారులతో విచారణ ఆదేశించారు. ఈ క్రమంలోనే రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియ మదనపల్లె కు వచ్చి విచారణ చేపట్టారని అన్నారు. భూ బాధితులు ఎవరైనా ఉంటే తమకు అర్జీలు ఇవ్వాలని సిసోడియా ఇచ్చిన పిలుపుమేరకు రెండు రోజుల్లోనే వందల సంఖ్యలో బాధితులు క్యూ కట్టి అర్జీలు ఇవ్వడాన్ని బట్టి ఏ స్థాయిలో భూములు అన్యాక్రాంతమయ్యాయో తెలుసు కోవచ్చని అన్నారు. ఒవెన్యూ సదస్సుల ద్వారా ప్రజలకు ముఖ్యంగా భూములు కోల్పోయిన బాధితులకు తగు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 1 నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులకు తహశీల్దార్, డిటి, ఆర్ఐ, విఆర్ఒ అవసరమైతే జాయింట్ కలెక్టర్ కూడా వచ్చి హాజరవుతారని తెలిపారు. బాధితులు తమ అర్జీలను గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సులో నేరుగా అధికారులకు ఇచ్చి న్యాయం పొందాలని సూచించారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జె వెంకటేష్, నాయకులు యాలగిరి దొరస్వామినాయుడు, సురేంద్రయాదవ్ పాల్గొన్నారు.

పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని వినియోగించుకోండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈనెల 20 నుంచి సెప్టెంబర్ 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయ భాస్కర్‌రావు సూచించారు. ఈ పథకంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గొల్లపల్లి, నారపురెడ్డిపల్లె గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసుమారు 185 గేదెలకు టీకాలు వేయడం జరిగిందని, నాలుగు నెలలు వయస్సు దాటిన ఆవులు, గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పాడి రైతులకు సూచించారు. పశుకాపరులు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. పశువులు ఆరోగ్యంగా, పాలదిగుబడి రావాలంటే టీకాలు వేయించాలన్నారు.కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్, జెవిఐ వరదయ్య, ఎల్ఎస్ఎలు బసవరాజు, హరిబాబు, పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో, రాజంపేట

I.P.No. 5/2024

దేసబోయిన సుబ్రమణ్యం, తండ్రి డి. వెంకటరమణయ్య, వయస్సు 47 సం॥లు, హిందుకులం, డోర్ నెం.1/71, గుండ్లూరు, రాజంపేట, అన్నమయ్య డిస్ట్రిక్ట్, ఆధార్ నెం.9126 2757 6797. సెల్: 9390752691.

...పిటీషనరు

వర్సెస్

1. జెట్టి విజయభాస్కర్, వయస్సు 50 సం॥లు, హిందుకులం, నివాసం రాళ్ళచెరువుపల్లె గ్రామం, ఓబులవారిపల్లె మండలం, పెద్దఓరంపాడు పోస్ట్, అన్నమయ్య జిల్లా. సెల్: 9655071974.
2. గాడి శ్రీనివాసులురెడ్డి, వయస్సు 55 సం॥లు, హిందు కులం, డోర్ నెం.2522, కె.గొల్లపల్లె, రంగంపల్లె, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
3. బుడిగె అశోక్, తండ్రి బుడిగె మల్లేశం, వయస్సు 42 సం॥లు, హిందుకులం, నివాసం గుర్రవన్నపేట చెర్యల్, వరంగల్-516355, తెలంగాణ రాష్ట్రం.
4. ఉటుకూరు వెంకటేసు, తండ్రి యు.వెంకటరమణ, వయస్సు 50 సం॥లు, హిందుకులం, నివాసం నగరవరం గ్రామం, అండ్ పోస్ట్, చిట్వేల్ మండలం, అన్నమయ్య జిల్లా.
5. కడయగాడి ఈశ్వరి, భర్త కె.వీరభద్ర, వయస్సు 45 సం॥లు, హిందుకులం, నివాసం: నగరవరం గ్రామం అండ్ పోస్ట్, చిట్వేల్ మండలం, అన్నమయ్య జిల్లా.
6. పాడిగి అంజలి, భర్త పడిగి రవి, వయస్సు 55 సం॥లు, హిందు, నివాసం డోర్‌నెం.1/169, తాళపాక, మన్నూరు, రాజంపేట - 516126, అన్నమయ్య జిల్లా.
7. నాయుని సుబ్బయ్య, తండ్రి సుబ్బన్న, వయస్సు 45 సం॥లు, హిందు, డోర్‌నెం.5/33, తోపు స్ట్రీట్, చిట్వేల్ గ్రామం అండ్ పోస్ట్, అన్నమయ్య జిల్లా.
8. పెరుపాక శంకరయ్య, తండ్రి వెంకటయ్య, వయస్సు 50 సం॥లు, హిందుకులం, నివాసం నారాయణరాజు పడుసవాడ, అనంతరాజుపేట పోస్ట్, అన్నమయ్య జిల్లా.
9. సుబ్బగారి కోటేశ్వర, తండ్రి సుబ్బగారి శివయ్య, వయస్సు 43 సం॥లు, హిందుకులం, నివాసం పెనగలూరు మండలం, వెలుగచెర్ల గ్రామం, అన్నమయ్య జిల్లా.
10. కట్ల శివరామ్ నాయుడు, వయస్సు 50 సం॥లు, హిందుకులం, నివాసం కటారుపల్లె గ్రామం, పెనగలూరు మండలం, అన్నమయ్య జిల్లా.
11. షేక్ ఖాజా హుస్సేన్, తండ్రి షేక్‌ఖాదర్ బాషా, వయస్సు 42 సం॥లు, ముస్లిం కులం, డోర్‌నెం.2/1049, నాగరాజుపేట, కడప.
12. టి.కనకయ్య, తండ్రి టి.పుల్లయ్య, వయస్సు 50 సం॥లు, హిందుకులం, నివాసం రంగసముద్రంపోస్ట్, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
13. శ్రీమతి పూజ బంగారాణి, భర్త పూజ గణేష్, వయస్సు 45 సం॥లు, హిందుకులం, నివాసం నాలదిష్‌నగర్, యానం, కాకినాడ, ఈస్ట్‌గోదావరి జిల్లా.

...రెస్పాండెంట్స్

పబ్లిక్ నోటీసు

పై కనీన పిటీషనరు పై కనీన రెస్పాండెంట్స్ దగ్గర ప్రోనోట్స్ మరియు చేతి బదులుగా రూ.42,22,000/- డబ్బులు అప్పు చేసి తీర్చలేక పై కనీన పిటీషనరు పై కోర్టులో తనను దివాళాదారుడుగా డిక్లయర్ చేయమని సివిల్ వ్యాజ్యంను దాఖలు చేసినారు. కనుక యెవరికైనను పై కనీన పిటీషనరును దివాళాదారుడుగా తీర్మాణం చేయడంలో అభ్యంతరములు వున్నచో పై కనీన కోర్టులో 03.09.2024 న ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వ్రాతములకంగా అభ్యంతరము లు తెలుపుకొనవచ్చును అని యావన్మందికి తెలియజేయు చున్నాము.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
ఎమ్.సుధాకర్ బాబ్జీ
అడ్వకేట్, కడప.

బదిలీ ధ్రువపత్రం జరిపోనది

పి. రవి, S/o, పి. చంద్రయ్య, సిబ్బవాండ్లపల్లి, వడ్లకుంట గ్రామం & పోస్ట్ కంభంవారిపల్లి (మండలం), అన్నమయ్య (జిల్లా), పిన్ నెంబర్ :517214, 02/08/24వ తేదీ నా పీలేరు నుండి వడ్లకుంట వెళ్ళుతుండగా ఇంటర్మీడియ్యట్ బదిలీ ధ్రువ పత్రము జరిపోయినది (అడ్మిషన్ నంబర్ :3632/2008) దొరికినవారు ఈ ఫోన్‌కీ తెలియజేయండి తగిన పరితోసికం ఇవ్వబడును. ఫోన్ నెంబర్ :9704421987.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : LAKKIREDDYPALLI

O.S.No. 65/2024

1. Shaik Mukther Banu, W/o Late Afizulla, aged about 54 years, Muslim, House wife,
2. Shaik Jaffar Sadiq, S/o Late Afizulla, aged about 22 Years, Muslim, Business,

Both are resident of Door No.11/450, Chinna Bestha Veedhi, M.R.Street, Kadapa Town & City-516001,YSR Kadapa District.

...Petitioners/Plaintiffs

Vs

D2. Shaik Anwar Basha, S/o Fakruddin, aged about 65 years, Muslim, near Nalanda School, Lakkireddipalli Town, Lakkireddypalli Mandal, Annamayya District.
D5. Shaik Latheef, S/o Shaik Mohiddin Sab, aged about 53 years,
D6. Shaik Nazeer Ahammad, S/o Shaik Mohiddin Sab, aged about 49 years, D5 and D6 are residing at Teachers Colony, Lakkireddipalli Town & Mandal, Annamyya District.

...Respondents/Defendants No.2, 5 & 6.

SUMMONS & NOTICES TO DEFENDANTS/ RESPONDENTS NO.2,5 AND 6

Please take notice that the above suit filed against you for declaration of the suit property. The said suit and injuction petition I.A.No.346/2024 and I.A.No. 347/2024 are posted for your appearance on 04.09.2024 at 10.30 AM. On that day you should appear before the Hon'ble Court and file your objections in any, if you did not appear on that day, the above petitions will decide in your absence as set exparte.

V.BALAJI REDDY, B.A.,B.L.,
Advocate for Plaintiff,
Lakkireddypalli.
Cell: 9849389451.

పేరు మార్చబడినది

అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, గ్రామం, పాత పోస్ట్ ఆఫీస్ వీధి, డోర్ నెం: 2-1535/1లో నివాసముండు ఖాజీ సయ్యద్ మహబూబ్ సాహెబ్ కుమారుడు ఖాజీ సయ్యద్ నవాజుద్దీన్ **(KHAZI SYED NAWAZUDDIN)**అను నేను ఇదివరలో ఖాజీ సయ్యద్ నవాజుద్దీన్ **(KHAZI SYED NAVAZUDHIN), S/o** ఖాజీ సయ్యద్ మహబూబ్ సెబ్ **(Khazi Syed MahaboobSeb)** అని పిలవబడేవాడిని. అయితే నేను నా పేరును ఖాజీ సయ్యద్ నవాజుద్దీన్ **(KHAZI SYED NAWAZUDDIN), S/o** ఖాజీ సయ్యద్ మహబూబ్ సాహెబ్ **(KHAZI SYED MAHABOOB SAHEB)** గా మార్చు కొన్నాను. కావున ఇకపై నేను ఖాజీ సయ్యద్ నవాజుద్దీన్ **(KHAZI SYED NAWAZUD-DIN) S/o** ఖాజీ సయ్యద్ మహబూబ్ సాహెబ్ **(KHAZI SYED MAHABOOB SAHEB)** అని పిలువబడెదను.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 11 of 2019
O.S.No. 15 of 2014

ఎస్.వెంకటరమణ (died) మరియు వగైరాలు

...పిటీషనర్స్/వాదులు

Vs

బి.రామయ్య మరియు వగైరాలు.

...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

8 & 9వ రెస్పాండెంట్‌నకు నోటీసు

8వ రెస్పాండెంట్:

8. సి.అంజి, S/o లేట్ రామయ్య,
9. సి.చంద్ర, S/o లేట్ రామయ్య.

ఇరువురి నివాసం : ఎగువ హరినవడా, H/o నడిమికంద్రిగ గ్రామం,& పోస్ట్, గుర్రంకొండ మండలం, అన్నమయ్య జిల్లా.

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై పై కేసును 05.09.2024వ తేదీన వాయిదా వేసిఉన్నారు. కావున మీరు నేరు కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 05.09.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపు కొనవలెను. లేనియడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//By Order of Court//
ఎమ్.భవాని శంకర, M.A., B.L.,
న్యాయవాది, పీలేరు.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P.No. 98 of 2021

ఎ.నాగిరెడ్డి.

...పిటిషనర్

Vs

ఎ.విజయలక్ష్మీ మరియు వగైరాలు.

...రెస్పాండెంట్స్

2వ రెస్పాండెంట్‌నకు నోటీసు

2వ రెస్పాండెంట్:

ఎనుగొండ మురళి, S/o వై.రాజశేఖర్ నాయుడు, తిప్పిరెడ్డి గారిపల్లి, H/o కోన, కలకడ మండలం,అన్నమయ్య జిల్లా.

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై పై కేసును 06.09.2024వ తేదీన వాయిదా వేసిఉన్నారు. కావున మీరు నేరు కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 06.09.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపు కొనవలెను. లేనియడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//By Order of Court//
కలకడ రామస్వామి రెడ్డి, B.Com., B.L.,
న్యాయవాది, పీలేరు.

మహారాజశ్రీ ప్రిసిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) రాజంపేట

H.M.O.P No : 19/2024

కట్టా చాముండేశ్వరి భర్త కట్టా రమేష్ డాటర్ ఆఫ్ సింగన సుబ్రహ్మణ్యం సింగనవారిపల్లి గ్రామం, మిట్టమీదపల్లి పోస్ట్, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.

...పిటిషనరు

వర్సెస్

కట్టా రమేష్ తండ్రి కట్టా జయరామయ్య డోర్ నెంబర్ 6/114 ఓబనపల్లి గ్రామం & పోస్ట్ రైల్వేకోడూరు మండలం అన్నమయ్య జిల్లా.

...రెస్పాండెంట్

నోటీసు

పిటీషనరు, రెస్పాండెంట్ మీద విడాకులు కోరుతూ పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్ లో శ్రీ కోర్టు వారు నోటీసులు పంపినను రిస్పాండెంట్ తీసుకోలేదు. కావున రెస్పాండెంట్ 23.09.2024న ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గానీ హాజరు కానంతట పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
ఏ.వి.సుబ్రహ్మణ్యం
జానకినాథ్,
అడ్వకేట్స్, నందలూరు.
సెల్ : 9440129650